నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీజీఎస్పీడీసీఎల్ సీబీడీ చార్మినార్, ఫలక్‌నుమా ఏడీఈలు ఓ ప్రకటనలో తెలిపారు. చార్మినార్ సీబీడీ ఏడీఈ పరిధి మషారత్ ఫంక్షన్ హాల్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు. రషీద్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు. జనప్రియ ఓహెచ్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే ఫలక్‌నుమా సీబీడీఏడీఈ పరిధి నీలం సెంటర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3గంటల వరకు. సాయిబాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధి లోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఫలక్‌నుమా ఏడీఈ తెలిపారు.

నేడు 'సెయింట్ ఆన్స్'లో నేషనల్ యూత్ పార్లమెంట్ పోటీలు

గోల్కొండ: మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో 17వ నేషనల్ యూత్ పార్లమెంట్ 2024–25 పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఏ.విజయరాణి తెలిపారు. భారత రాజ్యాంగం, భారత పార్లమెంట్‌పై విద్యార్థినులకు అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు జడ్జీలుగా డాక్టర్ జాన్సన్, సయ్యద్ అజీజ్‌పాషా, డాక్టర్ పి.వెంకటరమణ వ్యవహరిస్తారని, ఉదయం 10:30 గంటలకు కళాశాలలోని సెయింట్ జోషెఫ్స్ ఆడిటోరియంలో జరుగుతాయని ఆమె తెలిపారు.

యువకులు క్రమశిక్షణతో మెలగాలి

గోల్కొండ: రంజాన్ మాసంలో శుక్రవారం ప్రార్థనలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆల్ ఇండియా ఖీరత్ కమిటీ అధ్యక్షుడు కారీ సయ్యద్ మతీన్ అలీషా ఖాద్రీ అన్నారు. గోల్కొండ రిసాల బజార్‌లోని అక్తరీ మసీదులో శుక్రవారం సందర్భంగా ఆయన ముస్లింలకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశం ఎన్నో కులాలు, మతాల ప్రజల కలయికతో విశిష్ట గుర్తింపు పొందిందన్నారు. తమ తమ కుల ఆచారాలను పాటిస్తూ దేశ ప్రజలు పండుగలను జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం స్ఫూర్తితో యువకులు క్రమశిక్షణతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు



రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అబిడ్స్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని గోషామహల్ బీఆర్ఎస్ నాయకులు షాహినాయత్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ నేతలు ఆశీష్‌కుమార్ యాదవ్, కొల్ల ప్రదీప్‌కుమార్, శివరాజ్, శ్రీనివాస్, అనిల్‌కుమార్, విజయ్ ముదిరాజ్, ఇతర నాయకులు ఇన్‌స్పెక్టర్ రవీందర్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.



మహేష్‌నగర్‌లో..



సాయికృప అపార్ట్‌మెంట్‌లో..



గుడిమల్కాపూర్‌లో చిన్నారుల సందడి



తారామతి వద్ద..



గాంధీనగర్‌లో..



ఛత్రినాకలో..



జంగమ్మెట్‌లో..



నాగులబండలో..



గౌలిపురాలో..



మీరాలంమండిలో కామదహనం

రంగ్ బర్సే.. ఉత్సాహం వెల్లివిరిసే..!

వాడవాడలా రంగుల పండుగ

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం రాత్రి కామదహనం, శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్తీలు, కాలనీల్లో ఉదయం నుంచి పిల్లలు, యువత, పెద్దలు బయటకు వచ్చి ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



వేడుకల్లో మీరాలంమండి మహాంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రాజుల అంజయ్య



ఇమాంపురాలో..



మెహిదీపట్నంలో..



జియాగూడ బీజేపీ హోలీ మిలన్‌లో ..



లాల్‌దర్వాజాలో..



రిసాలబజార్‌లో..



గుడిమల్కాపూర్‌లో..



రికాబ్‌గంజ్‌లో..



చార్మినార్ వద్ద..



చాంద్రాయణగుట్టలో..



లంగర్‌హౌస్‌లో..



మల్లేపల్లిలో..



హనుమాన్‌నగర్‌లో..



టోలిచౌకీలో..



గోల్కొండ కోట వద్ద..



మాట్లాడుతున్న సయ్యద్ షా నజ్ముల్దీన్ ఖాద్రీ

మక్కా మసీదులో యౌముల్ ఖురాన్ సభ

శాలిబండ: ముస్లింలు రంజాన్ మాసాన్ని ఎంతో పవిత్ర మాసంగా భావిస్తారని..ఈ మాసంలో ప్రతి ముస్లిం నమాజ్, తరాబీలో ఖురాన్ చదవాలని సయ్యద్ షా నజ్ముల్దీన్ ఖాద్రీ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రెండో శుక్రవారం సందర్భంగా మక్కా మసీదులో సామూహిక ప్రార్థనల అనంతరం ఆలిండియా సున్నీ ఉలామా బోర్డు ఆధ్వర్యంలో యౌముల్ ఖురాన్ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నజ్ముల్దీన్ ఖాద్రీ మాట్లాడుతూ..రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షలు ఉంటూ దాన ధర్మాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా సున్నీ ఉలామా బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

మెగా పెయింటింగ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు అభినందనీయం



మహిళా చిత్రకారులతో రిటైర్డ్ జడ్జి మంజుశ్రీ తదితరులు

గన్‌ఫౌండ్రీ: 118 మంది మహిళా చిత్రకారుల పెయింటింగ్స్‌తో కూడిన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని విశ్రాంత జడ్జి కె.మంజుశ్రీ అన్నారు. మాసబ్ ట్యాంక్‌లోని జేఎన్‌టీయూ ఫైనార్ట్స్ కళాశాలలో సిరి ఆర్ట్ గ్యాలరీ ఆధ్వర్యంలో సిరి శక్తి పేరిట నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్‌కు శుక్రవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై సందర్శించారు. 8 ఏళ్ల నుంచి 88 ఏళ్ల వయస్సు గల మహిళలతో కూడిన మెగా పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను దార్లా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 15వ తేదీతో ఈ ఎగ్జిబిషన్ ముగుస్తుందని ఎగ్జిబిషన్ నిర్వాహకులు సిరి స్వామి, శివకుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి అనిత రాజేంద్ర, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి



మజ్లిస్ నాయకులతో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శుక్రవారం టోలిచౌకీ మెరాజ్ కాలనీలో ఆయన ప్రత్యేక ప్రార్థనల అనంతరం వివిధ డివిజన్లకు చెందిన మజ్లిస్ నాయకులతో మాట్లాడారు. మజ్లిస్ పార్టీ సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉందన్నారు. ఎటువంటి పక్షపాతం లేకుండా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే తమ ఆశయమన్నారు. హోలీ పండుగను ఆయా ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల శ్మశాన వాటికలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే తాను నానల్‌నగర్ తిరుపల్లిగడ్డలోని హిందూ శ్మశానవాటికలో గత వారం పవర్‌బోరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రిస్టియన్ సోదరులకు సైతం శ్మశానవాటికకు జాగాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట అబ్బాస్‌హుస్సేన్, అలీముద్దీన్, మజీద్‌ఖాన్ తదితరులున్నారు.

అభినందనలు

చాంద్రాయణగుట్ట: గ్రూప్–1 పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన లలితాబాగ్ డివిజన్‌లో నివాసం ఉండే ట్రాఫిక్ ఎస్సై సాయి శ్రీనివాస్ యాదవ్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న సాయి శ్రీనివాస్ గ్రూప్–1లో 473.5 మార్కులు సాధించిన సందర్భంగా బీఆర్ఎస్ లలితాబాగ్ డివిజన్ అధ్యక్షుడు జమ్మిచెట్టు రాజు, లలితాంబ ఆలయ కమిటీ మాజీ సభ్యుడు నారని గోపాల్, ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యుడు సర్వేష్, వ్యాపారవేత్త నర్సింహా అతనికి పూల బొకే అందజేసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రీనివాస్ తల్లిదండ్రులు రాజుయాదవ్, తల్లి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



సాయి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న స్థానిక నాయకులు

జోరుగా ఇఫ్తార్ విందులు



ఇఫ్తార్ విందులో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

గోల్కొండ: షేక్‌పేట్‌లోని మజీద్ తౌహీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందుకు హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ హాజరయ్యారు. మజీదు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ కార్పొరేటర్ మహ్మద్ రాషేద్ ఫరాజుద్దీన్, మజ్లిస్ నాయకులు మహ్మద్ ముస్తాఫా, మసీదు నిర్వహణ కమిటీ ప్రతినిధులు, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.



విందులో అంజదుల్లా ఖాన్ తదితరులు

ఇఫ్తార్ విందులకు ఎంతో ప్రాధాన్యం..

చార్మినార్: రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు స్నేహ స్వభావాన్ని పెంపొందిస్తాయని ఎంబీటీ అధికార ప్రతినిధి అంజదుల్లాఖాన్ అన్నారు. హజ్రత్ బుర్హనా షరీఫ్ దర్గా వద్ద శుక్రవారం జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడుతూ..వివిధ రాజకీయ పార్టీలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ముస్లింలకు ఇఫ్తార్ విందును అందజేస్తూ వారిపట్ల తమకున్న సోదరభావాన్ని చాటిచెబుతున్నారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

గన్‌ఫౌండ్రీ: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి సర్కిల్–16 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో ఉజ్వల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెల్లవారేలోగా తమ విధులను నిర్వర్తించి నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలతో మారుతి దివాకర్‌బాబు తదితరులు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9989616273